


# పేదల దేవుడు అంబేద్కర్

- ◆అంబేద్కర్ బాటలోనే నా ప్రయాణం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ◆ ఏఎంసీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన ఘనత మాది
- ◆ కందుకూరులో అంబేద్కర్ భవన్ నిర్మిస్తామన్న ఎమ్మెల్యే
- ◆అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఘననివాళి

**కందుకూరు శిఖర జనసాక్షి:** దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాల్సిన గొప్ప వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని,స్వలాభం చూసుకోకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కష్టపడి పేదలకు అంబేద్కర్ దేవుడు అయ్యాడని ఎమ్మెల్యే ఇంటూని నాగేశ్వరరావు అన్నారు. చిన్నప్పుడు పాఠశాలలో అంటరానితనానికి గురైన తరువాత పట్టుదలతో అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న లక్ష్యంతో భారత రాజ్యాంగానికి రూపకర్తగా మారారని ఎమ్మెల్యే తెలిపారు. మంగళవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కందుకూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పూల మాలవేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు, దళిత,ప్రజా సంఘాల నేతలతో కలిసివెళ్లి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.అక్కడే అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించారు.నిర్వాహకులు రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని నాగేశ్వరరావు చెప్పారు.ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ఏర్పాటైన నిలువెత్తు విగ్రహాలు అంబేద్కర్ గొప్పత నానికి సాక్షాలుగా నిలుస్తున్నాయని అన్నారు.అంబేద్కర్ ఆశయాలుకొనసాగించేలా,అంబేద్కర్ చూపిన బాటలోనే తన ప్రయాణం సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి స్పష్టం చేశారు.కందుకూరు పట్టణంలో త్వరలో అంబేద్కర్ భవన్ నిర్మించి అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ముఖ్యంగా కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు.దళిత బహుజనులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,రూరల్ అధ్యక్షుడు బూస్సారెడ్డి కృష్ణారెడ్డి,నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి,నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి,ఎస్సీ నేతలు రాయపాటి శ్రీను,గోచిపాతల మోషే, మట్టిగుంట శ్రీను, మెండా లెనిన్,చనుమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, బద్దిపూడి శిఖామణి, మణికే మాల్యాద్రి,సుదర్శిశ్యామ్,కోటపూరి శ్రీను,యల్లంటి మాల్యాద్రి,పులినాగరాజు,చింతల సింగయ్య,జడరవీంద్ర,బెంజిమన్,లింగాబత్తిన మాల్యాద్రి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్. రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం,టీడీపీ నేతలు నార్నె రోశయ్య,ముచ్చు శ్రీను,ముచ్చువేణు,అల్లం వెంకటేశ్వర్లు, కూనం నరేంద్ర,నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ,కంసాని మయూరి, అశ్విని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా డా..బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కందుకూరు శిఖరజనసాక్షి:** డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కందుకూరు ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కందుకూరు ఖండ సంఘ చాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం టిడ్కో ఇళ్ల వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు మాట్లాడుతూ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఆర్ఎస్ఎస్ వారందరూ గణ వేషణలో వచ్చి అంబేద్కర్‌కు నివాళులర్పించడం విశేషం.



## వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**కందుకూరు శిఖర జనసాక్షి:** మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత,భార తరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు కందుకూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిలర్పించారు.ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ భారత దేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదని కొనియాడారు. కుల,మత,ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరూ ఒక్క టేననే భావంతో భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించారని తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల మధ్య కుల,మత విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మహోన్నత మానవతావాది అంబేద్కర్ స్ఫూర్తితో విభేదాలు లేకుండా ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తిని స్వీకరించి ఐక్యంగా ఉండాల ని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్.రఫీ,జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య,రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్,జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం సెక్రెటరీ కాకర్ల రాజగోపాల్,రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు,నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఉచ్చులూరి రవీం ద్ర,పల్నాటి చెన్నయ్య, నియోజకవర్గ వికలాంగుల విభాగ అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్‌రావు,చక్కా సింగయ్య,జిల్లా సెక్రెటరీ చీమలరాజా,కరేటి సుబ్బారావు,షేక్ సుల్తాన్,జిల్లా బీసీ సెల్ నెంబర్ చింతలపూడి సురేష్,నియోజకవర్గ డాక్టర్స్ విభాగ అధ్యక్షులు చింతలపూడి సుధాకర్,జంగిలి సుబ్బారావు,షేక్.రహీం,పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేనిగోపి,యడ్ల మాధవరెడ్డి,కొచ్చర్ల మాల్యాద్రి,పేయ్యాల వెంకట రమణయ్య, రామకుమారస్వామి,షేక్.మస్తాన్‌వలి,గడ్డం శివరామయ్య, జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్‌రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి,నియోజకవర్గ అంగన్‌వాడీ విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి,తన్నీరు ధరణి,లక్ష్మి,ఆదామ్ బీబీ, బుచ్చిరెడ్డి మణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.